

ధాన్యం ట్రాక్టర్‌తో కలెక్టరేట్‌కు వస్తున్న రైతు

# ధాన్యంతో కలెక్టరేట్‌కు..

- మిల్లర్ లోడ్ దింపుకోకపోవడంతో ఆగ్రహించిన రైతు
- ధాన్యపు బస్తాల ట్రాక్టర్‌తో గద్వాల ఐడీవోసీకు వెళ్లి నిరసన

గద్వాల, మే 28 : మిల్లర్ ధాన్యం మిల్లులో దింపుకోవడం లేదంటూ గట్టు మండలం తప్పెట్లమొర్సు గ్రామానికి చెందిన రైతు ధాన్యం ట్రాక్టర్‌తో వచ్చి కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే గట్టు మండలం తప్పెట్ల మొర్సు గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు తనకు ఉన్న ఎకరన్నర పొలంలో వరి పంట సాగు చేశారు. వరి ధాన్యం శుద్ధి చేసిన తర్వాత ధాన్యం కొను గోలు చేయాలని గట్టులోని కొనుగోలు సెంటర్ వద్దకు శాంపిల్ తీసు కెళ్లారు. తేమ శాతం పరి శీలించిన సెంటర్ నిర్వాహ కులు ధాన్యం తూకం వేసుకొని నేరుగా మాచర్లలోని మి ల్లుకు తీసు కెళ్లాల్సిందిగా 50 గన్నీ బ్యాగులు ఇచ్చి పం పారు. రైతు 47సంచుల ధాన్యాన్ని కాంటా వేసు కొని కొ ను గోలు సెంటర్ నిర్వాహకుడు చెప్పిన విధంగా వరి ధా న్యాన్ని రైతు మిల్లు దగ్గరకు తీసు కెళ్లారు. మిల్లు యజమా ని ధాన్యం బాగ లేదని ధాన్యాన్ని మిల్లులో దించుకోనని నీ ధాన్యం దిబ్బలో పోసుకో అని వెటకారంగా మాట్లా డి నట్లు రైతు తెలిపారు. హామా లీలతోపాటు ట్రాన్స్‌పోర్టు ఖర్చు భరించి మేమే ధాన్యం మిల్లు దగ్గరకు తీసుకెళ్తే మిల్లు యజమాని దురుసుగా ప్రవర్తించినట్లు రైతు వాపో యారు. మీరు తెచ్చిన ధాన్యం మిల్లు ఆడిస్తే నూకలు వస్తా యని అందువల్ల నేను మిల్లులో దించుకోనని చెప్పడంతో ఆగ్ర హించిన రైతు నేరుగా ధాన్యం నింపిన బస్తాలను తీసు కొని జిల్లా కేంద్రంలోని కలెక్ట రేట్‌కు చేరు కొని కలెక్టర్‌కు తన గోడును వెళ్లబోసు కోవ డానికి వచ్చారు. ఆరుగాలం రైతు కష్టపడి పంట పండిస్తే దేవుడు వరమిచ్చినా పూజారి కరు ణించడం లేదన్న చందంగా కొనుగోలు సెంటర్ నిర్వా హకులు ధాన్యం మంచిగా ఉందని సంచులు తీసుకెళ్లి ధాన్యం నేరుగా మిల్లుకు తీసుకు పోవాలని చెబితే మిల్లర్ మాత్రం ధాన్యం బాగ లేదనే సాకుతో మిల్లులో దింపుకో కుండా వేధించడంతో చేసేది లేక కలెక్టరేట్ వద్దకు చేరు కొని నిరసన వ్యక్తం చేశాడు.

### ఇలాంటి దుస్థితి ఎప్పుడూ రాలేదు



పదేండ్లలో ఇలాంటి దుస్థితి రైతులకు ఎప్పుడు రాలేదు. కేసీఆర్ హయాంలో ధాన్యం కొను గోలు వేగవంతం చేసి, ధాన్యాన్ని మిల్లులకు తర లిం చి వెంటనే ఖాతాల్లో నగదు జమ చేసేవారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొను గోలు చేయడంలో నిర్లక్ష్యం, నగదు చెల్లిం పుల్లో ఆలస్యం చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. కొను గోలు సెంటర్ నిర్వాహకులు ధాన్యం బాగుందని చెబితేనే సంచులకు నింపి మిల్లుకు తీసుకొచ్చా. అక్కడికెళ్లాక ధాన్యం బాగా లేదం టు న్నారు. ఈ ఇబ్బందులు చాలా మంది రైతులు ఎదు ర్కొం టున్నారు. న్యాయం చేయాలని కోరుతూ ధాన్యం ట్రాక్టర్‌ను కలెక్టరేట్‌కు తీసు కొచ్చా. న్యాయం చేసే వరకు ఇక్కడే ఉంటా.

**- శ్రీనివాసులు, రైతు, తప్పెట్లమొర్సు**

# హసితశ్రీ చదువుకు అండగా..

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



విద్యార్థిని హసితశ్రీని సన్మానిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మే 28 : ఇటీవల విడుదలైన ఇంటర్ వా ర్షిక ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని కేడీఆర్ నగర్‌కు చెందిన వరప్ర సాద్‌గుప్తా కుమార్తె హసితశ్రీ ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గానూ 466 మార్కులు సాధించి ప్ర తిభ కనబర్చింది. ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన వి ద్యార్థిని హసిత శ్రీని బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శాలువాతో సన్మానించి అబినందించారు. ఈ సందర్భంగా ఐఐటీ ప్రిప రేషన్ కోసం తాను అండగా ఉంటానని మాజీ మంత్రి భరోసా ఇచ్చారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే లక్ష్యాన్ని సులువుగా సాధిస్తారని అన్నారు. అ దేవిధంగా విద్యార్థిని హసితశ్రీ జన్మదిన శుభాకాం క్షలు తెలిపి ఆశీర్వదిం చారు. కార్య క్రమంలో బీఆర్‌ఎస్ నాయ కులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పెండెం కురుమూర్తి యాదవ్, జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం దుబాయికి..


- గోపాల్ యోగక్షేమాలు అడ్వకేట్‌ను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూ బ్‌నగర్ అర్బన్, మే 28 : హన్వాడ మండలం పెద్దదర్పల్లికి చెందిన గోపాల్ దుబా యిలో చిక్కుకుపో యి న విషయం తెలిసిందే. అత డిని ఇండియాకు తీసు కొ చ్చేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇ చ్చిన మాట మేరకు.. బుధవారం దుబా యికు వెళ్లిన ఆయన గోపాల్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నా రు. అనంతరం అక్కడ ఉన్న అడ్వకేట్, లీగల్ కన్సల్టెం ట్ బొబ్బిలిశెట్టి అనురాధతో సమా వేశమ య్యారు. గో పాల్ కేసుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఇదివరకు నమో దైన కేసుతో మరో కేసు గో పాల్‌పై నమోదైనట్లు తెలిపారు. సాధ్య మైనంత త్వరగా కేసు బెయిల్ వచ్చేలా కృషి చేయాలని న్యాయవాదిని కోరారు. అనంతరం గోపాల్ తల్లి, కుటుంబ సభ్యుల తో ఫోన్‌లో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడి వారికి ధైర్యం మి చ్చారు. న్యాయపరంగా అవసరమైన చర్యలు తీసుకొని త్వరలోనే బెయిల్ వస్తుందని పేర్కొన్నారు. సమస్య ఉన్న దని చెప్పిన వెంటనే స్పందించి దుబా యికు వెళ్లినమాజీ మంత్రి శ్రీనివాస్‌గౌ డ్‌కు గోపాల్ బంధువు నర్సిం హులు కృతజ్ఞతలు తెలిపాడు. శ్రీనివాస్‌గౌడ్ వెంట ప్రముఖ ఎన్ ఆర్‌ఐ గుమ్మడాల శ్రీకాంత్ ఉన్నారు.



దుబాయిలో అడ్వకేట్, లీగల్ కన్సల్టెంట్ అనురాధతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# శంకర్‌నాయక్‌కు అండగా ఉంటాం



ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, మే 28 : బీఆర్‌ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్య క్షుడు శంకర్‌నాయ క్‌కు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి అన్నారు. శంకర్‌నాయక్ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని సిటీ న్యూరో దవా ఖానలో చేర్చా రు. విషయం తెలుసు కొని మా జీ ఎమ్మెల్యే ఆల బుధవారం దవాఖానకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి వివరా లను తెలుసుకొని వైద్యులను సంప్ర దిం చారు. శస్త్రచికిత్స అవసరమని వైద్యులు చెప్పగా ఇందుకు ఎ మ్మెల్యే రూ.లక్ష ఆర్థికసాయం అంద జేశారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ పా ర్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ బా ల కోటి రూ.25వేలు, రాముడాథోడ్ రూ.5వేలు, భట్టుపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు రూ.5వేలు, కరి వెన మాజీ సర్పంచ్ రూ.5వేలు, రూ.40 వేల ఆర్థిక సాయాన్ని అంద జేశారు. మాజీ ఎమ్మె ల్యే వారిని అభినందిం చారు.



మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో వైద్య పరీక్షల కోసం వేచి ఉన్న గర్భిణులు

నమస్తే తెలంగాణ విజిట్ NAMASTHE VISIT

# పేద రోగికి పెద్ద కష్టం

డాక్టర్లు ఉండరు.. ట్రీట్‌మెంట్ చేయరు

మహబూ బ్‌నగర్, మే 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి పాలమూరు జిల్లాలో సర్కారు వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారింది. సర్కారు దవాఖానలు ఉన్నాయని ధైర్యంతో వస్తే ఇక్క డి డాక్టర్లు ప్రైవేట్ దవాఖానలకు రెఫర్ చేస్తున్నారు. కేవలం అవుట్ పేషంట్స్‌కు దగ్గు, జలుబు, చిన్నచిన్న వాటికి ట్రీట్‌మెంట్ ఇస్తూ మమ అనిపిస్తున్నారు. ఎమర్జెన్సీ కేసులు వస్తే హుటా హుటిన ప్రైవేట్ దవాఖానకో లేదా హైదరా బాద్‌కో రెఫర్ చేసి చేతులు దు లుపుకొంటున్నారు. ఇక ఏ టెస్ట్ కావాలన్నా బయటికి పోవా ల్సిందే. మందుల కొరత అంటూ చిట్టీలు రాసి పంపిస్తున్నారు. బయట ఉన్న జనరిక్ మందుల షాప్‌కు వెళితే ఈ మందులు లేవంటూ బయటికి పంపిస్తున్నారు. ఇక జిల్లా దవా ఖానలో సి బ్బందిదే హవా నడుస్తోంది. డబ్బులు ఉంటేనే బెడ్ దొరికే పరి స్థితి నెలకొన్నది. ఇక టెస్టులు చేయడానికి కూడా వెను కాముందు అవుతున్నారు. ఏవో సాకులు చెప్పి టెస్టులన్నింటికీ బయటికే పంపిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని జిల్లా కేంద్రాల్లోని దవాఖానలను బుధవారం 'నమస్తే తెలంగాణ' బృం దం పరి శీలించింది. ఈ సందర్భంగా అనేక విస్తుపోయే విషయా లు బయటపడ్డాయి. సాక్షాత్తు సీఎం సొంత జిల్లాలోనే ఈ పరి స్థితి నెల కొన్నది. జిల్లా ఉన్న తాధికారులు తనిఖీలు నిర్వహించినా సిబ్బంది పనితీరు మాత్రం మారలేదన్న ఆరోప ణలు ఉన్నాయి.

### పాలమూరు దవాఖానలో ప్రైవేట్ దందా..

ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవా ఖా నలో ప్రైవేట్ దందా సాఫీగా నడుస్తున్నది. ఇక్కడి డాక్టర్లు సిబ్బంది తమకు అనుకూల మున్న ప్రైవేట్ దవా ఖానలకు రెఫర్ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. క్రిటికల్ కేసులు వస్తే ఏకంగా హైదరాబాద్‌కు పంపించి చేతులు దులుపుకుం టున్నారు. తమ కుటుంబ సభ్యులను రక్షించుకోవాలని తాపత్రయంతో జనం డాక్టర్ల మాయలో పడిపో తున్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖాన ముందు అటు ఇటు ప్రైవేట్ అంబులెన్స్‌లే ఇందుకు నిదర్శనం. దవాఖాన సిబ్బంది కుమ్మక్కై రోగులను సీరియస్ ఉందని చెబుతూ వెను వెంటనే అంబులెన్స్‌లను రప్పిస్తూ డబ్బు లతో పీల్చుకుతింటున్నారు. తొందరగా తీసుకెళ్తే బతుకు తాడని చెప్పి అంబులెన్సుల్లో ఇష్టా రీతిగా డబ్బులు వసూలు చేసి కమి షన్లు దండుకుం టున్నారు.

### ప్రభుత్వ అంబులెన్సులు ఏవీ!?

గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మహబూ బ్‌నగర్ ప్రభుత్వ జిల్లా దవా ఖానకు ప్రత్యేకంగా అన్ని హంగులతో కూడిన 5 అంబులెన్స్‌లు కేటా యించారు. దీనికి తోడు గిఫ్ట్ స్మైల్ కింద అప్పటి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మహబూ బ్‌నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డిలు పేదలకు అందుబా టులో ఉండాలని ఉద్దే శంతో అంబులెన్స్‌లు కేటా యించారు. అయితే ఈ అంబులెన్స్ లన్నీ ప్రభుత్వ దవాఖానలో మూలన పడేశారు. నిర్వహణ లేక కాదు ప్రైవేట్ అంబులెన్స్‌ల దందాలను ప్రోత్సహించాలని ఉద్దే శంతో వీటిని వాడడం లేదు. ఇక డాక్టర్లు వచ్చిన కేసులన్నీ జిల్లా కేంద్రంలోని ప్రముఖ ప్రైవేట్ దవా ఖానకు.. లేదా హైదరాబాద్ దవా ఖానలకు రెఫర్ చేస్తూ కమీషన్లు దండుకుం టున్నారనే ఆరో పణలు ఉన్నాయి.

### ఉమ్మడి జిల్లాలో కూడా ఇదే పరిస్థితి..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జోగుళాంబ గద్వాల, నాగ ర్‌క ర్నూల్, నారాయణపేట జిల్లా దవాఖానల పనితీరు కూడా ఇదే విధంగా ఉంది. ఆయా జిల్లా వైద్య శాఖ అధికారులు పట్టించుకో క పోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం ఏటా విలు వైన మందులు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నప్పటికీ అవన్నీ మాయమవుతున్నాయి. దవాఖానలో ఇన్ పేషెంట్‌గా చేరిన వారికి కూడా ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బం దులు పెడుతున్నారు. కాన్పు కోసం వచ్చిన మహి ళను నాన మాటలు అంటూ మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు. ఇటీ వల మహబూ బ్‌నగర్ దవాఖానలో వైద్యం కోసం వచ్చిన ఓ మహిళ సిబ్బంది మాట తీరుతో దవా ఖానలోని బాత్రూంలో ఆత్మ హత్యకు పాల్పడింది. ఈ ఘటనను రోగి బంధువుల మీదికే నెట్టి చేతులు దులు పుకున్నారని ఆరోప ణలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా కేంద్రంలో అన్ని శాఖల అధికారులు అందు బాటులో ఉన్నా ప్రభుత్వ దవా ఖాన తీరు మాత్రం మారడం లేదు. నారాయణ పేట జిల్లా దవాఖాన పరిస్థితి కూడా ఇదే విధంగా తయా రైంది.

### గుండె నొప్పితో వస్తే... ఎస్వీఎస్‌కు పంపారు..

'మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానలో ఇటీవల దేవరకద్ర మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన కొండమ్మ గుండె నొప్పితో అర్ధరాత్రి మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు వచ్చింది. వచ్చి రాగానే ట్రీట్‌మెంట్ చేయాల్సిన సిబ్బంది డాక్టర్లు లేరని వెంటనే ప్రైవేట్ దవాఖానకి వెళ్లాలని సూచించారు. కనీసం ప్రాథమిక చికిత్స కూడా చేయకుండా లోపలికి వచ్చిన పేషెంట్‌ను బయటికి పంపించారు. ప్రాణభయంతో ఆ రాత్రి ప్రైవేట్ అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ దవాఖానకు తరలిస్తే అప్పటికే కాంటాక్ట్‌లో ఉన్న డాక్టర్లు పేషెంట్‌కు డబ్బులు కట్టమని డిమాండ్ చేశారు. రాత్రి అయ్యింది డబ్బులు మా చేతిలో లేవు మళ్లీ ఊరికి వెళ్లాలి. రేపు ఉదయం తీసుకొస్తాం అన్న ప్రైవేట్ దవాఖాన సిబ్బంది కనికరించలేదు. దీంతో మళ్లీ హుటాహుటిన హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. అక్కడ పరిశీలించిన డాక్టర్లు కనీసం ప్రథమ చికిత్స ఎందుకు చేయలేదని మీరు అడగలేదా? అంటూ బంధువులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లోపు ట్రీట్‌మెంట్ ప్రారంభించిన ఫలితం కనబడినట్టే కనబడి మూడు రోజుల తర్వాత ఆమె చని పోయింది. మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖాన నిర్లక్ష్యమే కారణం అని తెలిసినా ఏ ఒక్కరిపై చర్యలు లేవు'.

..ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్న ఇక్కడి సూపరింటెండెంట్, ఆర్‌ఎంవో తమ పదవులను కాపాడుకునేందుకు డాక్టర్లు సిబ్బందిపై పెత్తనం చెలాయించేందుకు మాత్రమే పని చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలో పనితీరును మెరుగుపర్చాలని లేకపోతే పేద రోగులకు అన్యాయం జరుగుతుంది అని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

- సర్కారు దవాఖానల్లో వైద్య వేదన
- అంతంత మాత్రమే అందుతున్న సేవలు
- పలు చోట్ల సౌకర్యాల్లేక రోగుల అవస్థలు
- 'ఓపి'కతో నిరీక్షణ.. గర్భిణుల పడిగాపులు
- 'ప్రైవేటు'కు రెఫర్ చేస్తున్న సిబ్బంది
- రికమండేషన్ ఉంటేనే ఈజీ ట్రీట్‌మెంట్
- బంధువులే వీల్‌చైర్లు, స్ట్రెచ్చర్లలో పేషెంట్లను తరలిస్తున్న వైనం
- పాలమూరులో సిబ్బందిదే హవా
- గద్వాలలో ముడుపులిస్తేనే పోస్టుమార్టం
- సీఎం సొంత జిల్లాలో వైద్యం అస్తవ్యస్తం


# సౌకర్యాలు కరువు

- నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానలో టాయిలెట్లు, నీటి సమస్య

నాగర్‌కర్నూల్, మే 28 : నాగర్‌క ర్నూల్ జిల్లా కేంద్రంలోని జన రల్ దవా ఖానలో రోగుల తాకిడికి అను గుణంగా సౌకర్యాలు కరు వ య్యాయి. బుధవారం 'నమస్తే తెలంగాణ' విజిట్‌లో పలు విష యాలు వెలుగు చూశారు. ముఖ్యంగా 500 నుంచి వెయ్యి మంది కిపైగా రోగులు వచ్చే దవాఖానలో బాత్రూంలు సక్రమంగా లేక పోవడం, ఉన్న బాత్రూంలకు నీటి సమస్య కార ణంగా సక్రమంగా ఉపయో గించులేక పోవడంతో ఇన్ పేసెంట్లు, రోగుల సహాయకు లు, సిబ్బంది, నర్సులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న బాత్రూంలకు నీటి సౌకర్యం లేక రోగులు, నర్సులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. నడవలేని రోగులను డాక్టర్ వద్దకు గానీ, స్కానింగ్ సెంటర్లకు, ఎక్స్‌రేల రూమ్‌లకు తీసు కెళ్లేం దుకు సహాయకులు పట్టిం చుకోవడం లేదని ఆరోప ణలు విని పిం చాయి. నడవ లేని రోగులను వారి బంధువులో లేదా వెంట వచ్చిన వారో వీల్‌చైర్లపై తీసు కె ళ్లారు. రోగులకు డాక్టర్లు రాసిన మందుల్లో ఏ దో ఒకటి అందు బాటులో లేకపోవడంతో బ యటకు రాస్తున్నారు. అత్యవసరమైన రోగులు ఇక్కడ దొరకని మందులను బయటి మెడికల్ దుకాణాల్లో కొను గోలు చేస్తున్నారు. మరికొం దరు ఇచ్చిన మందులతో సరిపెట్టుకుంటున్నారు. నిత్యం దవా ఖానలో 100 నుంచి 200 మందికి రక్త పరీక్షలు చేస్తున్నారు. ఐపీ, డీపీ టెస్టులు జనరల్ దవా ఖానలో చేస్తుండగా, థైరాయిడ్ లేక ఇతర రోగులకు సంబం ధించిన పరీక్షల కోసం స్థానికంగా ఉన్న డయా గ్నోస్టిక్ సెంటర్‌కు తరలిస్తున్నారు. ఇందుకోసం వచ్చే వారు రెండు, మూడు సార్లు 3 కి.మీ. దూరం లోని ఉన్న డయా గ్నోస్టి క్‌కు వెళ్లాల్సి వస్తుంది. రెండు నెలల కిందట ప్రారంభించిన సిటీ స్కా నింగ్ ఇప్పటికీ 600లకు పైగా స్కానిం గ్‌లను చేప ట్టారు. దవాఖానలోని ప్రధాన లిఫ్ట్ పనిచేయకపో వడంతో రోగులు, వారి వెంట వచ్చిన సహాయ కులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోగుల వెంబడి వచ్చిన సహాయకులు బెంచీలు లేక కింద కూర్చున్నారు. బాలింతలు ఉండే రెండో అంత స్తులో కప్పు పైనుంచి నీటి లీకేజీలతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. జనరల్ దవా ఖానగా మారాక రోగుల తాకిడి పెరి గినా అందుకను గుణం గా సౌకర్యాల కల్పన లేదు.



నాగర్‌కర్నూల్‌లో విచారణ గదిలో నేలపై పడుకున్న రోగుల సహాయకులు



వీల్‌చైర్‌లో రోగులను తీసుకెళ్తున్న కుటుంబీకులు

పేట ప్రభుత్వ దవాఖానలో మందుల్లేక బయట మెడికల్ షాపులో కొనుగోలు చేస్తున్న రోగుల బంధువులు

# స్థాయి మారినా.. తీరు మారలే..

- గద్వాల దవాఖానలో రోగుల వెతలు
- గంటల కొద్దీ గర్భిణుల నిరీక్షణ
- వృథాగా ఆక్సిజన్ ప్లాంట్

గద్వాలటౌన్, మే 28 : గద్వాలలోని ఏరియా దవాఖాన జిల్లా జన రల్ దవా ఖానగా స్థాయి మారిన తీరు మాత్రం మార లేదు. అవే ఇబ్బందులు.. అవే కొరతలు.. అవే అవస్థలు.. అదే నిర్లక్ష్యం.. రోగులతో మర్యాదగా నడుచుకోవాలి.. మెరు గైన వైద్యం అందిం చాలి అన్న ఉన్న తాధికారుల మాటలు గాలి బుడగలుగానే మారి పో యాయి. ప్రతి రోజు వైద్యం కోసం వచ్చే గర్భిణులు గంటల కొద్ది నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. కూర్చుకోవ డానికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఉన్న చోటనే నిల్చునే స్థితిలో లేక కొందరు గర్భిణులు కిందనే కూర్చునే పరిస్థితి నెల కొంది. అలాగే రోగుల సహాయం కోసం వచ్చే వారి కోసం కనీస సౌకర్యాలు కరు వ య్యాయి. దీంతో రోగుల బంధువులు, రోగులను చూడటానికి వచ్చిన వారు చెట్ల కింద నేల మీదనే కూర్చుం టున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో కడుపుతో ఉన్న మహిళ లకు కల్పించే సౌకర్యాలు ఇవేనా అంటూ గర్భిణుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్‌ను సద్విని యోగం చేసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం రూ. లక్ష లు వెచ్చించి ఏర్పా టు చేసిన రేడియాలజి హబ్ టెక్నీ షియన్లు లేక వృథాగా ఉండి పోయింది. సీటీ స్కాన్, టూడీఈకో ఉన్న ప్రజలకు ఎలాంటి ఉప యోగం లేకుండా పోయింది. చికిత్స పొందు తున్న రోగుల పట్ల వార్డుబా యలు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగుల బంధువులు ఆరో పిస్తున్నారు. సహాయం కోరితే పట్టిం చుకోకుండా వెళ్లి పోతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మందుల కొరత లేదం టూనేరోగుల కోరిక మేరకు బయటకు మందులు రాస్తున్నా మని వైద్యులు చెప్పడం విడ్డూరంగా ఉంది. పోస్టుమార్టం అయ్యాక శవాన్ని అప్పగించే సమయంలో కొందరు సిబ్బంది వైద్యుల పేరు చెప్పి వేల రూపాయలు డి మాండ్ చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి.



గద్వాలలో దవాఖానలో ఓపీ కోసం రోగుల బారులు



పాలమూరులో స్ట్రెచ్చర్‌పై మందులు తీసుకెళ్తున్న దృశ్యం

గద్వాలలో వృథాగా ఆక్సిజన్ ప్లాంట్

పేట దవాఖాన ఆవరణలో అపరిశుభ్రంగా..

### గంటల కొద్దీ నిలబడాల్సి వస్తున్నది

ఓపీ రాయించుకునేందుకు గంటల కొద్దీ నిలబడాల్సి వస్తున్నది. లైన్‌లో నిలబడాలంటే ఇబ్బందిగా ఉంది. ఓపీ తరువాత డాక్టర్ కలిసేందుకు కూడా నానా అవస్థలు పడుతున్నాము. కూర్చోవడానికి కనీసం బెంచీలన్న ఏర్పాటు చేయాల్సి ఉండేది. ఓపీ రాయించుకునేందుకు ఓపిక ఉండడం లేదు. పరీక్షలు చేయించుకోవాలంటే ఒక రోజంతా దవాఖానలో ఉండాల్సి వస్తుంది.

**- సౌమ్య, గర్భిణి, గద్వాల**

# పేట దవాఖానకు సుస్తీ

నారాయణ పేట, మే 28 : అనారోగ్యం పాలై తన వద్దకు వచ్చే వారిని బాగు చేసి పంపించే సర్కారు దవా ఖానకే సుస్తీ చేసింది. అందరి మేలు కోరే తనను ఎవరు బాగు చేస్తారనే వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంది. నారాయ ణపేట జిల్లా దవాఖానను 'నమస్తే తెలంగాణ' బుధవారం విజిట్ చేయగా అనేక సమస్యలు వెలుగు చూశాయి. దవా ఖానలో కనీసం మందులు కూడా ఇవ్వలేని పరి స్థితి నెలకొందంటే దవాఖానలో ఏ మేరకు సేవలు అందుతు న్నాయో అర్థం చేసుకోవచ్చు. కనీస మందులను సైతం ఇవ్వ కుండా బయటకు పంపిస్తున్న పరిస్థితి ఏర్పడడంతో రోగులు, రోగుల బంధువులు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ దవాఖాన అంటేనే నిరు పేదలు వస్తారు. ప్రైవేట్ దవా ఖానకు పెళ్లి డబ్బులు పెట్టు కోలేకనే ప్రభుత్వ దవా ఖానకు వస్తే ఇక్కడ కూడా మందులను డబ్బులు పెట్టి కొను గోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. స్కానిం గ్‌లకు సైతం రూ.500 వసూలు చేస్తున్నారు. దీనికోసం ఏకంగా ఆన్‌లైన్ డబ్బులు చెల్లించేందుకు స్కానర్‌ను గోడకు అతికిం చడం కొస మెరుపు. డబ్బులు వేసే స్కానర్ ఫొటోను తీసిన ఫొటో గ్రాఫర్‌తో ఫొటో తొల గిం చాలని మెడికల్ కళా శాల ప్రిన్సిపాల్ హుకుం జారీ చేయడం కొసమెరుపు. దవా ఖాన పై పెచ్చులు ఊడిపోయి ఎప్పుడూ కూలుతుందో అన్న పరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతోంది. అంతే కాకుండా వర్షం వచ్చిన సమయంలో గోడలకు కరెంట్ షాక్ వస్తున్నదని రోగులు చెబుతున్నారు. ఇక ఎక్స్ రే గదిలో వర్షం కురుస్తుండడంతో బయట ఎక్స్ రే తీస్తున్న పరిస్థితి దాపు రించింది. మొత్తం మీద అందరి ఆరోగ్యం మేలు కోరే సర్కారు దవాఖాన నేడు వివిధ సమస్యలతో అనారోగ్యం పాలైంది. ఇప్ప టికైనా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి జిల్లా దవా ఖానలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతో ఉంది.



పేటలో స్కానింగ్ కోసం వచ్చి కుర్చీల్లేక కింద కూర్చున్న రోగులు